ntnews.com

దేవరకద్ర నియోజకవర్గం

ప్రజల మాట ప్రగతి బాట

6

నమస్తే తెలంగాణ
శనివారం 4 నవంబర్ 2023

## ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

**● ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**



దేవరకద్రలో బహిరంగ సభ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

దేవరకద్ర, నవంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో సోమవారం దేవరకద్ర నియో జకవర్గ కేంద్రంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసేందుకు నియో జక వర్గంలోని ప్రతి గ్రామం నుంచి తర లిరావాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం నియోజక వర్గ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో నిర్వహించే ప్రజాఆశీర్వాద సభా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే స్థానిక మండల నాయకులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బహిరంగా కోసం సభాస్థలం, హెలిప్యాడ్, పార్కింగ్ మరియు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## సైన్స్ రంగంలో జపాన్ వెళ్తున్న జిల్లా విద్యార్థిని



ఢిల్లీలో భావన ప్రదర్శనను పరిశీలిస్తున్న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

పాలమూరు, నవంబర్ 3 : మహబూబ్‌నగర్ జిల్లా మహాత్మా జ్యోతిరావుపూలే విద్యాలయం హన్వాడకు చెందిన తాటి భావన విద్యార్థిని ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్స్ పోటీల్లో భాగంగా జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి అటు నుంచి జాతీయ స్థాయికి ఎన్నికవుతూ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి శుక్ర వారం జపాన్ దేశానికి వెళ్తున్న సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, జిల్లా సైన్స్ అధికారి శ్రీని వాసులు ప్రత్యేకంగా అభినందిం చారు. గత నెలలో జాతీయ స్థాయిలో ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రదర్శనలో విద్యార్థిని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, కేంద్ర మంత్రులు సందర్శించి అభినందించారు.

## ఎన్నికల నియమాలను పాటించాలి

**● నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నటరాజ్**

దేవరకద్ర, నవంబర్ 3 : ఎన్నికల సంఘం రూపొందించిన నియమ నిబంధనలను పాటిం చాలని నియో జక వర్గ రిటర్నింగ్ అధికారి నటరాజ్ సూచిం చారు. శుక్ర వారం కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను పురస్కంచుకోని ఎన్నిక నామినేషన్‌కు సంబం ధించిన నోటిఫికేషన్ విడుదల అయిందన్నారు. ఈనెల 10 వరకు ఎన్నికలో పోటీ చేయూ అభ్యర్థులు నియో జక వర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల న్నారు. ప్రతి రోజూ కార్యాల యంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గం టల వరకు కార్యాల యం లోకి అనుమ తి ఇవ్వుడునన్నారు. కార్యక్రమంలో డీఎస్‌పీలు రమ ణారెడ్డి, మహేశ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి రవీంద్రనాథ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దేవరకద్ర తాసీల్దార్ బ్రహ్మం గౌడ్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాలలో తనిఖీలు

కొత్తకోట, నవంబర్ 3 : మండలం లోని కని మెట్టులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర పరిశీల కులు సమగ్ర శిక్షాణ అదనపు డైరెక్టర్ వెంకట నర్సమ్మ శుక్ర వారం పరిశీలిం చారు. ఆ పాఠశాలలో తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్ర మాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు సూచనలను చేశారు. అనం తరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చారు. అలాగే పాలెం, కొత్తకోట బాలికల పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. కార్యక్రమంలో అధికారి యుగంధర్, ఎంఈవో కృష్ణయ్య పాల్గొన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమైతం

**● ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల**

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 3 : కాంగ్రెస్ పార్టీ చెప్పె మాయమా టలను నమ్మి ఓటు వేస్తే ఆగమైతమని దేవర కద్ర ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. శుక్ర వారం రాత్రి అడ్డాకులలో ఇంటింటికీ తిరిగి ఆమె స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్ రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ రాధిక, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.



అడ్డాకులలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఆల మంజుల

### బీఆర్‌ఎస్‌తోనే జీవితాల్లో వెలుగులు

మూసాపేట, నవంబర్ 3 : బీఆర్‌ఎస్ పాల నతోనే పేద ప్రజల చీకటి జీవితాల్లో వెలుగులు వచ్చినట్లు మాజీ రైతు బంధు మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి అన్నారు. మండలంలోని వేములలో శుక్ర వారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా రైతు, ప్రజా సుక్షేమ కోసం సీఎం కేసీఆర్‌ను అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో రవీందర్‌గౌడ్, బుగ్గన్న, కృష్ణయ్య, వెంకటయ్య, లడ్డు, మాధవులు, శ్రీనివా స్‌గౌడ్, కోడి బుర్రన్న పాల్గొన్నారు.

### దేవరకద్రలో..

దేవరకద్ర, నవంబర్ 3 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని బీఆర్‌ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్ర వారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి సీఎం కేసీఆర్ సహకరంతో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పట్టణంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిం చారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ శివనంద్, నాయకులు చంటి, రాము, బాల రాజు, అంజి, ఆశన్న, బద్రీ పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్ సభకు తరలిరావాలి

నియోజక వర్గ కేంద్రంలో సోమవారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున తర లిరా వాలని బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నర్సిం హారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జామేమసీద్ వద్ద ఉన్న దర్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహిం చారు. అనం తరం ముస్లిం మతపెద్దలతో మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండడంలో దేశంలో ఏరాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమల వుతున్నాయన్నారు. సోమ వారం నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు పట్టణం లోని ముస్లింలు తరలిరావాల న్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు సయ్యద్ జక్కి, సయ్యద్ షరీఫ్, మజరోద్దీన్, ఖాజా, ఖదీర్ పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి

భూత్పూర్, నవంబర్ 3 : బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంక టేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని మండల పరిషత్ అధ్యక్షుడు కదిరె శేఖర్‌రెడ్డి కోరారు. శుక్ర వారం ఆయన మండలంలోని వెల్కిచర్లలో ఇంటింటి ప్రచా రాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీలోని 4, 5వ వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరా జ్‌గౌడ్ ఇంటింటి ప్రచా రాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యంగా వ్యాపార సంస్థల వద్ద, ప్రయాణికుల వద్దకు వెళ్లి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. అమిస్తాపూర్‌లో ముడా డైరెక్టర్ సాయిలు, కోఆప్షన్ సభ్యుడు అజీజ్, కొత్తమొల్గరలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సిం హగౌడ్ ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సత్తూర్ నారా యణగౌడ్, మనెమోని సత్యానా రాయణ, గోప్లాపూర్ సత్యానా రాయణ, మురళీధర్‌గౌడ్, గడ్డం రాములు, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

### అడ్డాకులలో..

మూసా పేట(అడ్డాకుల), నవంబర్ 3 : ఎవరెన్ని ఎత్తుగడలు వేసినా బీఆర్‌ఎస్ పార్టీదే విజయమని అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ దోనూరు నాగార్జున రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటుపెద్దమునగల్‌చేడ్, అడ్డాకుల, కందూరు, పోన్నకల్, శాఖా పుల్ తదితర గ్రామాల్లో ఇంటింటికీ పార్టీ శ్రేణులు వెళ్లి మ్యానిఫెస్టో కర పత్రాలను పంపిణీ చేస్తూ వాటితో కలిగే లాభాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిం చారు. కార్యక్రమంలో నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



మూసాపేట : ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



దేవరకద్రలో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

### మదనాపురంలో..

మదనా పురం, నవంబర్ 3 : బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంక టేశ్వర్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం అజ్జకొల్లు, తిర్మలాయపల్లి గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలు, ఎన్నికల మ్యాని ఫెస్టోను ప్రజలకు వివరించి బీఆర్‌ఎస్ పార్టీకి ఓటువేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపిం చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



అడ్డాకులలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భూత్పూర్ : వెల్కిచర్లలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి



మదనాపురం : అజ్జకొల్లులో ..

## అధిక సంఖ్యలో తరలిరావాలి

**● ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి**

మూసా పేట(అడ్డాకుల), నవంబర్ 3 : సీఎం కేసీఆర్ సభకు ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో తర లిరా వాలని ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని పొన్నకల్, రాచాల, సుంక రాముయ్యపల్లి, శాఖా పూర్, కందూరు గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకుల జన సమీకరణ సన్నాహక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీఎం సభ విజయవంతం చేయడానికి పలు అంశాలపై చర్చిం చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తోకల శ్రీని వాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేం దర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జయన్నగౌడ్, ఎంపీటీసీ సంఘం మండలాధ్యక్షుడు రంగన్నగౌడ్, ఆలయ చైర్మన్ రమేశ్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

## సీఎం సభకు తరలిరావాలి

కొత్తకోట, నవంబర్ 3 : ఈనెల 6వ తేదీన దేవరకద్ర నియోజక వర్గంలో సీఎం కేసీఆర్ బహిరంగ సభకు తరలిరా వాలని పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, కౌన్సిలర్లు సంధ్య, పద్మ, కొండారెడ్డి, రాములుయాదవ్, రామ్మోహన్‌రెడ్డి, తిరుపతయ్య, నాగన్నసాగర్, ఖాజమైనొద్దీన్, మీసెక్, వహీద్, బాలకృష్ణారెడ్డి, పెంటన్న, పెంటన్నయాదవ్, తిమ్మన్న, ఆరవింద్, సంజీవ్ పాల్గొన్నారు.